క్లుప్తంగా

బియ్యం, మట్టి కలశాల అందజేత



మట్టి, బియ్యం కలశాలను అందజేస్తున్న బీజేపీ నాయకులు

గుంతకల్లు రూరల్: నాభూమి- నాదేశం కార్యక్రమంలో భాగంగా గుంతకల్లు మండలంలోని వివిధ గ్రామాల్లో సేకరించిన మట్టి, బియ్యం కలశాలను గురువారం బీజేపీ నాయకులు ఎంపీడీఓ కార్యాలయంలో అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ డిల్లీలో ఏర్పాటు చేయబోతున్న సైనికుల స్మృతివనం కోసం దేశవ్యాప్తంగా బియ్యం, మట్టి సేకరణ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. దీంతో బీజేపీ గుంతకల్లు శాఖ ఆధ్వర్యంలో మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల నుంచి సేకరించిన మట్టి, బియ్యం కలశాలను ఎంపీడీవో కార్యాలయ ఏఓ మురళీకి అందజేశామన్నారు.

తాడిపత్రిటౌన్: మండలంలోని గ్రామాల్లో సేకరించిన మట్టి, బియ్యాన్ని బీజేపీ నాయకులు గురువారం ఈఓపీఆర్‌డీ జిలాన్‌బాషాకు అందజేశారు. కార్యక్రమంలో బీజేపీ మండలాధ్యక్షుడు రాంబాబు, మండల ప్రధాన కార్యదర్శి బివీ శేషానందరెడ్డి, సోషల్‌మీడియా కన్వీనర్ అమర్నాథ్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

16న తలనీలాల వేలం

పెద్దపప్పూరు: అశ్వత్థనారాయణ స్వామి క్షేత్రంలో ఈనెల 16న తలనీలాలు పోగు చేసుకొను హక్కు కోసం బహిరంగ వేలం నిర్వహించనున్నట్లు ఆలయ ఈఓ సుబ్రమణ్యం తెలిపారు. మాఘమాసం మినహా మిడిదినాల్లో మాత్రమే తలనీలాలను పోగుచేసుకోవచ్చన్నారు. వేలంలో పాల్గొను వారు ముందుగా రూ.50 వేలు డిపాజిట్ చెల్లించాలని పేర్కొన్నారు.

ఏఈకి నివాళి



ఏఈ మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న దృశ్యం

గుత్తి: మిడుతూరు వద్ద 44వ జాతీయ రహదారిపై బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో గుత్తి ఆర్ఎస్‌కు చెందిన ఏఈ వసంత్‌కుమార్ మృతి చెందిన విషయం విదితమే. సమాచారం తెలుసుకున్న వైఎస్సార్ సీపీ జిల్లా నేత, కబడ్డీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు మంజునాథ్ రెడ్డి, జిల్లా నాయకులు రాజ్‌కుమార్‌రెడ్డి , కౌన్సిలర్ వరదరాజులు, సీనియర్ నాయకులు రామసుబ్బారెడ్డి, హరినాథ్‌రెడ్డి, డీలర్ హరి, గ్యాస్ నాగరాజు, అంగడి వలి, భాస్కర్‌రెడ్డి తదితరులు మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం వసంత్ కుమార్ మృతదేహంపై పుష్పగుచ్ఛం ఉంచి నివాళులర్పించారు.

సమాచారం హక్కు చట్టం బ్రహ్మాస్త్రం

గుంతకల్లు రూరల్: సమాచార హక్కు చట్టం సామాన్యుడి చేతిలో బ్రహ్మాస్త్రం లాంటిదని గ్రామీణ పౌరసేవా సమతి సభ్యులు పేర్కొన్నారు. సమాచార హక్కు ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా గురువారం స్థానిక సర్వేపల్లి రాధాకృష్ణ మున్సిపల్ బాయ్స్ హైస్కూల్‌లో విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని చేపట్టారు. సమాచార హక్కు చట్టంతో ప్రజలకు ఎంతో ఉపయోగం ఉందన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రవికుమార్, అడ్వకేట్ తిమ్మప్ప, ఉపాధ్యాయులు రామాంజనేయులు, సురేంద్ర, గ్రామీణ పౌరసేవా సమితి సభ్యులు లాలిరెడ్డి, రాయల్ అనిత, సురేష్, శేఖర్, బాలరాజు, ఈరప్ప తదితరులు పాల్గొన్నారు.

7 నుంచి మాదిగల విశ్వరూప మహా పాదయాత్ర



కరపత్రాలు విడుదల చేస్తున్న దృశ్యం

గుత్తి: ఎస్సీ వర్గీకరణ కోసం ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ అక్టోబర్ 7 నుంచి నవంబర్ 7వ వరకు మాదిగల విశ్వరూప మహా పాదయాత్ర నిర్వహిస్తున్నట్లు ఎమ్మార్పీఎస్ నాయకులు తెలిపారు. ఈమేరకు గురువారం ఆర్అండ్‌బీ బంగ్లాలో పాదయాత్ర కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు నగదాని సత్య, వీరన్న మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణే లక్ష్యంగా నవంబర్ 7న హైదరాబాద్‌లో భారీ బహిరంగ సభను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మాదిగలందరూ తరలివెళ్లి బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరారు. నాయకులు మద్దిలేటి, సునీత, వైకుంఠ, నాగేష్, లక్ష్మీనారాయణ, నాగన్న తదితరులు పాల్గొన్నారు.

జగనన్నతోనే పేదల సొంతింటి కల సాకారం

- ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి

బుక్కరాయసముద్రం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డితోనే పేదల సొంతింటి కల సాకారం అయిందని ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రంలోని సిద్దరాంపురం రోడ్డు సమీపాన సచివాలయ-5 పరిధిలో జగనన్న హౌసింగ్ కాలనీలో సాముహికంగా గృహ ప్రవేశాలు జరిగాయి. కార్యక్రమానికి ఎమ్మెల్యే హాజరయ్యారు. ముందుగా మండల కేంద్రంలో ఎన్ని లే అవుట్లు ఉన్నాయి, ఎంత మందికి ఇంటి పట్టాలు ఇచ్చారు. ఎన్ని ఇళ్లు మంజూరు చేశారని అధికారులతో వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో జగనన్న అధికారంలోకి వచ్చాక పేదల ముఖంలో చిరునవ్వు చూడాలనే లక్ష్యంతో నవరత్నాల పథకంలో భాగంగా అందరికీ ఇళ్లు పథకం ద్వారా అర్హులందరికీ ఇంటి పట్టాతో పాటు ఇళ్లు మంజూరు చేశారన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా 30.75 లక్షల ఇళ్ల పట్టాలను పంపిణీ చేశారన్నారు. ఇళ్లనే కాకుండా ఊళ్లనే నిర్మించారన్నారు. గత ప్రభుత్వంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలకు మాత్రమే ఇళ్లను మంజూరు చేసేవారన్నారు. జగనన్న ప్రభుత్వంలో ఎవరి ప్రమేయం లేకుండా వలంటీరు ద్వారా సచివాలయంలో దరఖాస్తు చేసుకోగానే 90 రోజుల్లో ఇంటి స్థలం మంజూరు చేస్తున్నారన్నారు. ఈ ప్రక్రియ నిరంతరంగా కొనసాగుతోందన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ సునీత, జెడ్పీటీసీ భాస్కర్, సర్పంచ్ పార్వతి, నియోజకవర్గం యువనేత ఆలూరి ఎర్రిస్వామిరెడ్డి, స్పెషలాఫీసర్ శ్రీదేవి, తహసీల్దార్ రమాదేవి, ఎంపీడీఓ తేజోత్స్న, హౌసింగ్ డీఈ శ్రీమన్నారాయణ, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ అంకే నరేష్, గువ్వల రాజశేఖర్‌రెడ్డి, ఎంపీటీసీలు కాలువ వెంకటలక్ష్మి, సుజాత, ఉప సర్పంచ్ వరలక్ష్మి, హౌసింగ్ ఏఈ రాజశేఖర్‌రెడ్డి, పూల నారాయణస్వామి, చికెన్ నారాయణస్వామి, కొండమ్మ, ముత్యాలశీన, చేపల రమణ తదితరులు పాల్గొన్నారు.



లబ్ధిదారులకు ఇళ్ల పత్రాలను అందిస్తున్న ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి



ఇంటిని ప్రారంభిస్తున్న చైర్‌పర్సన్ భవాని, వైస్ చైర్‌పర్సన్ నైరుతిరెడ్డి

సంబరంగా నూతన గృహప్రవేశాలు

గుంతకల్లుటౌన్: నిరుపేదల సొంతింటి కలను సాకారం చేసిన ఘనత సీఎం జగనన్నదేనని మున్సిపల్ చైర్‌పర్సన్ భవాని, వైస్ చైర్‌పర్సన్ నైరుతిరెడ్డి తెలిపారు. గురువారం పట్టణంలోని దోనిముక్కల రోడ్డు జగనన్న లేఔట్లల్లో నూతన గృహాల ప్రవేశం ఆనందోత్సాహాల మధ్య జరిగింది. ఈ సందర్భంగా ప్రజా ప్రతినిధులు, అధికారులు పలువురు లబ్ధిదారుల గృహాలను ప్రారంభించి పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. చైర్‌పర్సన్ భవాని, వైస్ చైర్‌పర్సన్ నైరుతిరెడ్డి మాట్లాడుతూ జగనన్న కాలనీల్లో ఇళ్ల నిర్మాణాలు చూస్తే ఊళ్లను తలపిస్తున్నాయని చెప్పారు. ఇంటికి దీపమైన ఇల్లాలి పేరిట లక్షలాది రూపాయల స్థలమివ్వడమే కాకుండా ఇళ్లు నిర్మించి వారి సొంతింటి కోరికను నెరవేర్చిన జగనన్న ఆశీర్వదించాలని కోరారు. మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున, హౌసింగ్ డీఈ వెంకటేశ్వర్లు, ఏఈ మారుతి, సచివాలయ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

అండర్ డ్రైనేజీ మరమ్మతు పనులు పూర్తి చేయండి



అండర్ డ్రైనేజీ పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే పెద్దారెడ్డి

తాడిపత్రి అర్బన్: పట్టణంలో అండర్ డ్రైనేజీ మరమ్మతు పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి కాంట్రాక్టర్లను ఆదేశించారు. స్థానిక పీర్లమాన్యంలో జరుగుతున్న అండర్ డ్రైనేజీ మరమ్మతు పనులను గురువారం ఎమ్మెల్యే మున్సిపల్ అధికారులతో కలిసి పరిశీలించారు. యుద్ధప్రాతిపదికన పనులు పూర్తి చేసి ప్రజలకు ఇబ్బంది కలుగకుండా చూడాలని అక్కడున్న సిబ్బందిని ఆదేశించారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

యల్లనూరు: పార్టీలకు, కులమతాలకు అతీతంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్నామని ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి అన్నారు. గురువారం దంతలపల్లి, కొత్తపల్లి, నీర్జాంపల్లి, లక్ష్ముంపల్లి గ్రామాల్లో గడప గడపకూ మన ప్రభుత్వ కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే ప్రభుత్వ విద్యా సలహాదారు ఆలూరు సాంబశివారెడ్డితో కలిసి ఇంటింటికీ తిరిగి నాలుగున్నరేళ్లలో ఆయా కుటుంబాలకు అందిన లబ్ధిని వివరించారు. స్థానికులు పింఛన్లు, రోడ్లు తదితర సమస్యలు పరిష్కరించాలని కోరారు. స్పందించిన ఎమ్మెల్యే సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పాదయాత్రలో ప్రజలకు ఇచ్చిన హామీలను 99 శాతం పూర్తి చేసిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిదే అన్నారు. నాడు-నేడు పనులతో ప్రభుత్వ పాఠశాలలను సర్వాంగ సుందరంగాతీర్చిదిద్దారని తెలియజేశారు. వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రచార కమిటీ అధ్యక్షుడు ఈశ్వరరెడ్డి, జెడ్పీటీసీ భోగతి ప్రతాప్‌రెడ్డి, సర్పంచు నాగమహేశ్వరరెడ్డి, నాయకులు బాలవెంకటరెడ్డి, ప్రతాప్‌రెడ్డి, రామాంజినేయరెడ్డి, పెద్దిరెడ్డి, విజయభాస్కర్‌రెడ్డి, పురుషోత్తంనాయుడు, శివనాగిరెడ్డి, రామకృష్ణారెడ్డి, రామ్మోహన్‌రెడ్డి, మల్లారెడ్డి, గోపాల్, నాగరంగయ్య, శ్రీనివాసులరెడ్డి, తహసీల్దారు సుమతి, విద్యుత్ ఏఈ పద్మనాభరెడ్డి, హౌసింగ్ ఏఈ సుప్రజ తదితరులు పాల్గొన్నారు.



నీర్జాంపల్లిలో మహిళకు సంక్షేమ లబ్ధిని వివరిస్తున్న ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి

జగనన్న ఆరోగ్య సురక్షతో మెరుగైన వైద్యం

పెద్దవడుగూరు: జగనన్న ఆరోగ్య సురక్షతో ప్రజలందరికీ మెరుగైన వైద్యం అందుతోందని అనంతపురం ఎంపీ తలారి రంగయ్య పేర్కొన్నారు. గురువారం స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ జగనన్న సురక్షతో ఎంతో మంది పేదలకు నాణ్యమైన వైద్యంతో పాటు ఉచితంగా మందులను అందిస్తున్నారన్నారు. అనంతరం ఆయన వైద్య పరీక్షలు చేయించుకున్నారు. వైద్యులు 423 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులను అందించారు. తహసీల్దార్ నాగభూషణ, వైద్యులు శ్రీనివాస బాబు, శ్రీనివాసులరెడ్డి, అమర్‌నాథ్ , తాడిపత్రి మార్కెట్‌యార్డు చైర్మన్ కొట్టాలపల్లి హరినాథరెడ్డి, జెడ్పీటీసీ భాస్కర్‌రెడ్డి, సర్పంచ్ వరలక్ష్మి పాల్గొన్నారు.

యాడికి: మండల కేంద్రంలో గురువారం అనంతపురం ఎంపీ తలారి రంగయ్య జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంపై నాయకులు, కార్యకర్తలతో చర్చించారు. ఎంపీపీ ఉమాదేవి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ బొంబాయి రమేష్ నాయుడు, ఉప సర్పంచ్ కాసా చంద్రమోహన్ ఉన్నారు.

గుంతకల్లుటౌన్: స్థానిక బెంచికొట్టాలలోని డాక్టర్ వైఎస్సార్ అర్బన్ హెల్త్ సెంటర్‌లో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరం నిర్వహించారు. మెడికల్ ఆఫీసర్లు డాక్టర్ కె.జ్యోత్స్న, డాక్టర్ అరుణ, డాక్టర్ జయవర్ధన్‌రెడ్డి, డాక్టర్ అల్మాస్ 620 మందికి పరీక్షలు చేసి మందులు అందించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ ఎన్.భవాని కమిషనర్ మల్లికార్జున, అసిస్టెంట్ కమిషనర్ లావణ్య, కౌన్సిలర్లు విద్యారాణి, సుమోబాషా తదితరులు పాల్గొన్నారు.

యాడికి: లక్షుంపల్లెలో గురువారం జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరం ఏర్పాటు చేశారు. వైద్యులు అప్పయ్య, శ్రీరామ్‌కుమార్ వైద్య నిపుణులు లక్ష్మీ సంధ్య, పవన్‌కుమార్, కంటి వైద్య నిపుణుడు మధుసూదన్‌రాజు 320 మందికి వైద్య పరీక్షలు చేసి మందులు అందించారు. ఎంపీడీఓ లక్ష్మీనారాయణ, చిక్కేపల్లె గ్రామ సర్పంచు వెంకటలక్షుమ్మ పాల్గొన్నారు.

గుంతకల్లు రూరల్: నెలగొండ గ్రామంలో గ్రామ సర్పంచ్ పాటిల్ భాగ్యమ్మ అధ్యక్షతన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. వైద్యులు రోగులకు పరీక్షలు చేసి మందులు అందించారు. మున్సిపల్ వైస్ చైర్మన్ నైరుతీరెడ్డి, ఎంపీపీ మాధవి, జెడ్పీటీసీ కదిరప్ప, స్పెషలాఫీసర్ మధుసూదన్‌రావు, ఎంపీడీవో వెంకటరమణప్ప, ఈవోఆర్డీ నరసింహులు పాల్గొన్నారు.



రోగుల కేస్‌షీట్‌పై సిబ్బందితో ఆరా తీస్తున్న ఎమ్మెల్యే పెద్దారెడ్డి

ప్రజారోగ్యానికి జగనన్న సురక్ష

తాడిపత్రి అర్బన్: ప్రజారోగ్యానికి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం రక్షగా నిలుస్తోందని ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి పేర్కొన్నారు. గురువారం అంబేడ్కర్ నగర్‌లోని అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్‌లో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరం నిర్వహించారు. ఎమ్మెల్యే శిబిరాన్ని ప్రారంభించి రోగుల రిజిస్ట్రేషన్ కౌంటర్లు, మెడికల్ కౌంటర్లు, వైద్యుల కౌంటర్లను పరిశీలించారు. కేస్ షీట్‌లో రోగుల వివరాల నమోదును ఏలా పొందుపరుస్తారో సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే పెద్దారెడ్డి మాట్లాడుతూ ప్రజలకు ఎటువంటి సమస్య వచ్చినా వారికి తగిన వైద్య సేవలు సకాలంలో అందించాలని వైద్య సిబ్బందికి సూచించారు. మున్సిపల్ కమిషనర్ జి.రవి తదితరులు పాల్గొన్నారు.

తాడిపత్రిటౌన్: సజ్జలదిన్నె గ్రామంలో గురువారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. వైద్యులు రోగులకు పరీక్షలు చేసి మందులు అందించారు. వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ రాజు, ఎంపీడీఓ రంగారావు, సర్పంచ్ నీరజ తదితరులు పాల్గొన్నారు.

నేడు జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలు

శింగనమల: బుక్కరాయసముద్రం మండలం కేకే ఆగ్రహారం, గార్లదిన్నె మండలం కోటంక, నార్పల మండలం సుల్తాన్‌పేట, పుట్లూరు మండలం సూరేపల్లి, యల్లనూరు మండలం కల్లూరు సచివాలయాల్లో శుక్రవారం జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలు జరగనున్నాయి. ప్రజలు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అధికారులు సూచించారు.

తాడిపత్రిటౌన్: దిగువపల్లి గ్రామంలో శుక్రవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ రంగారావు తెలిపారు. అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకొవాలన్నారు.

శింగనమల: జూలకాల్వ గ్రామంలో గురువారం జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరం నిర్వహించారు. వైద్యులు రోగులకు పరీక్షలు చేసి మందులు అందించారు. ఎంపీపీ యోగేశ్వరి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుధారాణి, ఆర్డీఓ మధుసూదన్, తహసీల్దార్ ఈశ్వరమ్మ, ఎంపీడీఓ నిర్మలాకుమారి, సర్పంచ్‌లు రాధా, రాజారెడ్డి, మండల వైద్యాధికారి డాక్టర్.ఫిర్దోస్ పాల్గొన్నారు.

గార్లదిన్నె: మర్తాడు-1 గ్రామ సచివాలయంలో గురువారం జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరం నిర్వహించారు. వైద్యులు రోగులకు పరీక్షలు చేసి మందులు అందించారు. ఎంపీడీఓ విజయ భాస్కర్, ఈఓఆర్డీ వెంకటలక్ష్మి, సర్పంచు వరలక్ష్మి, ఎంపీటీసీ తిమ్మారెడ్డి పాల్గొన్నారు.

పామిడి: కండ్లపల్లిలో గురువారం సర్పంచ్ కోటంక సుజాత అధ్యక్షతన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరం నిర్వహించారు. డాక్టర్లు సుధాకర్, మనీషా, మాలతి, కిరణ్మయి 266 మంది రోగులకు పరీక్షలు చేసి మందులు అందించారు. మండల స్పెషలాఫీసర్ అప్పాజీరావు, డీటీ జీ లక్ష్మినారాయణరెడ్డి, ఈఓఆర్డీ బీవీ శశికళ పాల్గొన్నారు.

నార్పల: చామలూరు గ్రామంలో గురువారం జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరం నిర్వహించారు. వైద్యులు 200 మందికి వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు అందించారు. సర్పంచు స్వప్న, వైస్ ఎంపీపీ మల్లేశ్వరయ్య,ఎంపీడీఓ దివాకర్, ఈఓఆర్డీ లక్ష్మినరసింహ పాల్గొన్నారు.

యల్లనూరు: జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం దేశానికే ఆదర్శమని ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి అన్నారు. దంతలపల్లిలో గురువారం జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరానికి ఎమ్మెల్యే, ప్రభుత్వ విద్య సలహాదారు ఆలూరు సాంబశివారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్షతో ప్రజలకు ఆరోగ్య భద్రత లభిస్తుందన్నారు. ప్రతి ఒక్కరికీ మెరుగైన వైద్య సేవలను అందించాలని వైద్యులు కీర్తన, శివసాయికి సూచించారు. అంగన్‌వాడీ సిబ్బంది ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను పరిశీలించారు. పౌష్టికాహారంతో కూడిన వంటకాలను రుచి చూశారు. వైఎస్సార్ ఆరోగ్య సంపూర్ణ పోషకాలను పంపిణీ చేశారు. మండల స్పెషలాఫీసరు ఫిరోజ్‌ఖాన్, తహసీల్దారు సుమతి, జెడ్పీటీసీ భోగతి ప్రతాప్‌రెడ్డి, సర్పంచు నాగమహేశ్వరరెడ్డి పాల్గొన్నారు.



వైద్య సేవలపై డాక్టర్ కీర్తనతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి



పెద్దవడుగూరులో రోగులకు మందులు అందిస్తున్న ఎంపీ తలారి రంగయ్య

డిగ్రీ విద్యార్థి ఆత్మహత్యాయత్నం

గుత్తి: గుత్తి ఆర్ఎస్‌లోని రోప్ మకాన్‌లో నివాసముండే డిగ్రీ విద్యార్థి ఈశ్వర్ గురువారం నిద్ర మాత్రలు మింగి ఆత్మహత్యకు యత్నించాడు. కుటుంబ సభ్యులు గమనించి గుత్తి ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

అనంతరం వైద్యులు అనంతపురం రెఫర్ చేశారు. విద్యార్థి ఆత్మహత్యాయత్నానికి కారణాలు తెలియరాలేదు.

రాష్ట్ర స్థాయి స్విమ్మింగ్ పోటీలకు ఎంపిక

గార్లదిన్నె: స్థానిక మోడల్ స్కూల్ విద్యార్థులు రాష్ట్ర స్థాయి స్విమ్మింగ్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపాల్ సతీష్ పేర్కొన్నారు. గురువారం అనంతపురంలో జరిగిన జిల్లా స్థాయి స్విమ్మింగ్ పోటీల్లో అండర్-14 విభాగంలో బాలికలు ప్రియాంక, హరిప్రియ, బాలుర విభాగంలో ఈశ్వరయ్య, అండర్-17 బాలికల విభాగంలో తేజస్విని, పూజ, బాలురు విభాగంలో హరికృష్ణ, విజయ సింహరెడ్డి, పవన్, రుషి కేశవ్ ప్రతిభ చాటారన్నారు. దీంతో నిర్వాహకులు వారిని రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక చేశారన్నారు. విద్యార్థులు, పీఈటీ వెంకటేష్‌ను పాఠశాల సిబ్బంది అభినందించారు.



రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులు

కర్ణాటక మద్యం స్వాధీనం

తాడిపత్రి అర్బన్: పట్టణంలోని నందలపాడు సమీపంలో కర్ణాటక మద్యం విక్రయిస్తున్న పుట్లూరు మండలం కడవకల్లు గ్రామానికి చెందిన తలారి నగేష్‌ను గురువారం పోలీసులు అరెస్ట్ చేశారు. నిందితుడి నుంచి 60 విస్కీ టెట్రా ప్యాకెట్లను స్వాధీనం చేసుకుని రిమాండ్‌కు తరలించినట్లు సీఐ హమీద్‌ఖాన్ తెలిపారు.

దేవీ నవరాత్రులకు ఆహ్వానం

పామిడి: అనంతపురం ఎంపీ తలారి రంగయ్యను వైఎస్సార్‌సీపీ పట్టణ కన్వీనర్ జోజోడే కుమార్ ఆధ్వర్యంలో మండల నాయకులు అంబాభవాని నవరాత్రుల ఉత్సవాలకు రావాలని ఆహ్వానించారు. గురువారం రాత్రి కల్లూరు వైఎల్ఆర్ ఫంక్షన్‌హాల్‌లో ఎంపీని కలిసి ఆహ్వానపత్రిక అందజేశారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు జే ముకుందరావు, సభ్యులు జీ రాజశేఖర్‌రావు, కే వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

ఈ-కేవైసీ తప్పనిసరి

పామిడి: మండలంలో ఈ క్రాప్ నమోదు చేసుకున్న రైతులు ఈ- కేవైసీ తప్పనిసరిగా చేయించుకోవాలని ఏడీఏ ఎం వెంకట్రాముడు సూచించారు. గురువారం రామరాజుపల్లి ఆర్బీకేను ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. ఈసందర్భంగా ఆర్బీకే రికార్డులను పరిశీలించారు. ఈ-క్రాప్ బుకింగ్, ఈ-కేవైసీ నమోదుపై ఆయన ఆర్బీకే సిబ్బందితో ఆరా తీశారు. సర్పంచ్ డీసీ ముత్యాల్‌రెడ్డి, ఏఓ డీ లీనా వసుంధర, ఏఈఓ శ్రీనివాసరావు, వీఏఏ ఉష, ఎంపీఈఓ రామాంజనేయులు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అప్రమత్తత అవసరం



సైబర్ మోసాలపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న సీఐ హమీద్‌ఖాన్

తాడిపత్రి అర్బన్: సైబర్ నేరాలపై విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని అర్బన్ సీఐ హమీద్‌ఖాన్ సూచించారు. టైలర్స్‌కాలనీలో స్థానిక లోటస్ హైస్కూల్‌లో గురువారం సాయంత్రం సైబర్ నేరాలు, ఆన్‌లైన్ మోసాలు, రోడ్డు భద్రతపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా సీఐ హమీద్‌ఖాన్ మాట్లాడుతూ బాలికలు సెల్‌ఫోన్లకు దూరంగా ఉండాలని, అపరిచిత వ్యక్తులతో చాటింగ్ చేయొద్దన్నారు. సైబర్ మోసగాళ్ల మాయమాటలను నమ్మి డబ్బు పోగొట్టుకోవద్దన్నారు. ఎవరైనా ఈవ్ టీజింగ్‌కు పాల్పడినా, వేధించినా డయల్ 100కు ఫోన్ చేయాలని సూచించారు.

మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి



విద్యార్థులకు అవగాహనకల్పిస్తున్న సెబ్ సీఐ విజయ్‌కుమార్

తాడిపత్రి అర్బన్: విద్యార్థులు మత్తు పదార్థాలు, డ్రగ్స్‌కు దూరంగా ఉండాలని సెబ్ సీఐ విజయ్‌కుమార్ సూచించారు. గురువారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మత్తు పదార్థాలు, వాటి దుష్ప్రభావాలపై సెబ్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా సెబ్ సీఐ విజయ్‌కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు డ్రగ్స్, మత్తు పదార్థాలకు బానిసై బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దన్నారు. డ్రగ్స్ మహమ్మారి నేడు ప్రపంచాన్ని పట్టి పీడిస్తున్న అత్యంత భయంకర వ్యవసనమన్నారు. దీనిని తరిమికొట్టాల్సిన బాధ్యత యువత, విద్యార్థులపై ఉందన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లల నడవడికను, అలవాట్లను ఎప్పటికప్పుడు గమనిస్తుండాలన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ విజయ్‌కుమార్, అధ్యాపకులు, సెబ్ సిబ్బంది పాల్గొన్నారు.

వెయిట్ లిఫ్టింగ్‌లో రాష్ట్ర స్థాయికి ఎంపిక



ఇమ్రాన్ ఆలీని అభినందిస్తున్న దృశ్యం

శింగనమల: అనంతపురం ఇండోర్ స్టేడియంలో గురువారం జరిగిన స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ వెయిట్ లిఫ్టింగ్‌లో అండర్-17 బాలుర 96 కేజీల విభాగంలో శింగనమల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి ఇమ్రాన్ ఆలీ రాష్ట్ర స్థాయికి ఎంపికైనట్లు హెచ్ఎం సుజాతమ్మ, పీడీ నందకుమార్ తెలిపారు. త్వరలో కర్నూలులో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటాడన్నారు. విద్యార్థిని ఉపాధ్యాయులు , కోచ్‌లు అభినందించారు.

రాయితీతో పశుగ్రాస విత్తనాలు

బుక్కరాయసముద్రం: స్థానిక ప్రాంతీయ పశు వైద్యశాల పరిధిలోని బీకేఎస్, కొర్రపాడు, నార్పల, బి.పప్పూరు పశువైద్య శాలల్లో 75 శాతం రాయితీతో పశు గ్రాస విత్తనాలు రైతులకు అందుబాటులో ఉన్నాయని ఏడీ డాక్టర్ రత్నకుమార్ తెలిపారు. కిలో విత్తనం సబ్సిడీ పోనూ రూ.23 చెల్లించాల్సి ఉంటుందన్నారు. వివరాలకు 9440126869 నంబరులో సంప్రదించాలని సూచించారు.

వైఎస్సార్‌సీపీ సీనియర్ నేత మృతి



భూమిరెడ్డి రామ కేశవరెడ్డి(ఫైల్)

పుట్లూరు: వైఎస్సార్‌సీపీ సీనియర్ నేత, పుట్లూరు మాజీ సర్పంచ్ భూమిరెడ్డి రామకేశవరెడ్డి(80) గురువారం మృతి చెందారు. రెండు రోజుల క్రితం గుండెపోటుకు గురికావడంతో కుటుంబ సభ్యులు అనంతపురంలోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించడతో అక్కడే మృతి చెందారు. శుక్రవారం అంత్యక్రియలు నిర్వహిస్తున్నట్లు కుటుంబసభ్యులు తెలిపారు.